క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్

25-11-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక: 246

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



రాజమండ్రి పీఠం ఎవరిది?!

హోరాహోరీగా కార్పొరేషన్ పోరు

మేయర్ స్థానానికి బహుముఖ పోటీ

కూటమి తరుపున బరిలో బిజెపి అభ్యర్థి

కూటమి వైపే స్పష్టమైన మొగ్గు

క్రైమ్ మిర్రర్ గ్రౌండ్ రిపోర్ట్

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో : ఏపీలో పంచాయతీ ఎన్నికలు ఒకవైపు.. మున్సిపల్ ఎన్నికలు మరోవైపు హోరాహోరీగా సాగుతున్నాయి. ఇప్పటికే తొలి విడత పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యాయి. ఇప్పుడు మలి విడత జరుగుతున్నాయి. అయితే అందరి దృష్టి ఇప్పుడు రాజమండ్రి కార్పొరేషన్ పై ఉంది. ఇక్కడ మేయర్ పదవిని పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సైతం

- మిగతా 2వ పేజీలో

కోటి ఓట్లు.. 90 సీట్లు!



కాంగ్రెస్ లో కొత్త నినాదం

సిఎం రేవంత్ కొత్త స్లోగన్ .. పార్టీ శ్రేణుల నోట ఇదే మాట

తెలంగాణలో రెండోసారి అధికారంలోకి రావాలని కాంగ్రెస్ గట్టి ప్రయత్నాలు మొదలుపెట్టింది. పట్టు బిగించాలని చూస్తోంది. అందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కీలక నినాదం ఇచ్చారు. కోటి ఓట్లు.. 90 సీట్లు.. ఇదే మా లక్ష్యం అంటూ సీఎం రేవంత్ గీసిన గీతను ఇప్పుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం, పిసిసి చీఫ్ సహా పార్టీ శ్రేణులన్నీ ఒక బలమైన రాజకీయ నినాదం అందుకున్నాయి.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కోటి ఓట్లు సాధించడంతోపాటు 90 అసెంబ్లీ స్థానాల్లో ఘన విజయం సాధించి.. రెండోసారి అధికారంలోకి రావడమే ఏకైక అజెండాగా పార్టీ నేతలు కార్యాచరణ రూపొందిస్తున్నారు.

ఆ సంఖ్య పెరగాలని..

2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాల్లో విజయం సాధించింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే ఈసారి ఆ సంఖ్యను తొంబై కి పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంపై పిసిసి చీఫ్, మంత్రులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను

- మిగతా 3వ పేజీలో



తెలంగాణలో గోదావరి పుష్కర శోభ!

సన్నాహాలను ముమ్మరం చేసిన ప్రభుత్వం

అధికారిక లోగో, టాగ్ లైన్ లకు ప్రత్యేక ఆహ్వానం

ఎంపికైన వాటికి నగదు బహుమతులు

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: గోదావరి పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది తెలంగాణ ప్రభుత్వం. సన్నాహాలను వేగవంతం చేసింది. ఈ మహాక్రతువుకు ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలనే ఉద్దేశంతో అధికారిక లోగో, టాగ్ లైన్ రూపకల్పన పోటీని ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాదులోని జవహర్లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో ప్రత్యేక వర్క్ షాప్ జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పోటీ వివరాలను అధికారికంగా వెల్లడించారు. సృజనాత్మకత కలిగిన డిజైనర్లు, కళాకారులు, యువత ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొని

మిగతా 2లో

బిస్లరీ' వెనుక కథ ఇది!



పూర్తిగా క్లారిటీ ఇచ్చిన ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్

14 నెలల కిందట ఘటన అంటూ స్పష్టత

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్

బిస్లరీ.. ప్యాకేజీ డ్రింకింగ్ వాటర్ లో అగ్రగామి సంస్థగా కొనసాగుతూ వస్తోంది. నాణ్యత పరీక్షల్లో విఫలమైందనే కారణంతో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా విచారణకు అనుమతించినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ అధికారికంగా స్పందించింది. ఈ వివాదం సుమారు 14 నెలల కిందట నాటిదని.. 2025 సెప్టెంబర్ లో గోవాలోని తమ తయారీ ప్లాంట్లో ఉత్పత్తి అయిన ఒక బ్యాచ్కు సంబంధించినదని సంస్థ స్పష్టం చేసింది.



త్రిష చుట్టూ తమిళ రాజకీయాలు!

జయలలితతో పోల్చుతూ పోస్టర్లు

ఉప ఎన్నికల్లో పోటీ చేయాలంటూ నినాదాలు

ఖండించకపోవడంతో నిజమే అన్న అనుమానాలు

మిగతా 2,లో



మిగతా 2,లో

రైస్ మిల్లర్ల ధందా!

కస్టమ్ మిల్లింగ్ రైస్ పేరిట ప్రభుత్వ ధాన్యం పక్కదారి

రూ.6700 కోట్ల భారీ కుంభకోణం

ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ విచారణ వేగవంతం



ఉత్తరాంధ్రలో జనసేన పాగా!

అసెంబ్లీ ఎన్నికల్లో ఆరుగురు ఎమ్మెల్యేలు విజయం

తాజాగా రెండు జిల్లా పరిషత్తులు కైవసం

రెండు కార్పొరేషన్లతోపాటు మున్సిపాలిటీలు సైతం..

మిగతా 2లో



జెన్సన్ హువాంగ్ ఆన్ డ్యూటీ!

ఎన్విడియో సీఈఓ గా పునర్నియామకం

నిష్క్రమించిన పది రోజుల్లోనే తిరిగి అదే పదవిలోకి..

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: ప్రపంచ టెక్ దిగ్గజం ఎన్విడియా కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ సహ వ్యవస్థాపకుడు జెన్సన్ హువాంగ్ ను తక్షణమే కంపెనీ ప్రెసిడెంట్ గా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సభ్యుడిగా నియమిస్తున్నట్లు సోమవారం అధికారికంగా ప్రకటించింది. వరుస చర్చలు, సమావేశాల అనంతరం డైరెక్టర్ల బోర్డు యాక్టింగ్‌గా ఓటు వేసి ఆయనను తిరిగి బాధ్యతల్లోకి తీసుకున్నట్లు వెల్లడించింది. నవంబర్ 12న రాజీనామా చేసిన ఆయన కేవలం పది రోజుల వ్యవధిలోనే తిరిగి తన పదవిని చేపట్టడం టెక్ ప్రపంచంలో హాట్ టాపిక్ గా మారింది.

మిగతా 2,3,లో



వంగవీటి అభిమానుల్లో జోష్!

విజయవాడ మేయర్ గా ప్రమాణ స్వీకారం

తన పేరు పై స్పష్టత .. ఇప్పుడు దానిపైనే చర్చ

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో : విజయవాడలో సరికొత్త రాజకీయ అధ్యయం. నగర మేయర్ గా వంగవీటి రాధాకృష్ణ ప్రమాణస్వీకారం చేశారు. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆయన నగరానికి ప్రథమ పౌరుడయ్యారు. దాదాపు 20 ఏళ్ల పాటు ఆయన పవర్ పాలిటిక్స్ కు దూరంగా ఉన్నారు. 2004లో తొలిసారిగా ఆయన ఎమ్మెల్యే అయ్యారు.



రాజమండ్రి పీఠం ఎవరిది?!

అభ్యర్థిని బరిలో దించింది. 72 డివిజన్లో విస్తరించి ఉన్న రాజమండ్రి కార్పొరేషన్ లో 4.63 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. నవంబర్ 26న పోలింగ్ జరగనుంది. 30న ఫలితాలు వెల్లడించనున్నారు. తొలిసారిగా మేయర్ స్థానానికి ప్రత్యక్ష ఎన్నిక జరుగుతుండడం.. పైగా ఈ పదవి ఎస్సీ జనరల్ కేటగిరీకి రిజర్వ్ కావడంతో సామాజిక, రాజకీయ సమీకరణలు ఒక్కసారిగా వేడెక్కాయి.

రేసులో 13 మంది..

రాజమండ్రి మేయర్ రేసులో మొత్తం 13 మంది అభ్యర్థులు ఉన్నారు. ప్రధాన పోటీ మాత్రం ఎన్డీఏ కూటమి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీల మధ్య కేంద్రీకృతమైంది. కూటమి ఒప్పందంలో భాగంగా మేయర్ స్థానాన్ని బిజెపికి కేటాయించారు. ఆ పార్టీ తరపున మాజీ కార్పొరేటర్ రేలంగి శ్రీదేవి బరిలో ఉన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి దాసి వెంకట్రావు పోటీ చేస్తున్నారు. వీరితో పాటు కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎంపీ హర్ష కుమార్ కోడలు బుడితి అన్విత, వైసిపి రెబల్ నేత అజ్జరపు వాసు ఇండిపెండెంట్గా బరిలో ఉన్నారు. దీంతో ఈ ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారింది.

కార్పొరేటర్ గా అనుభవం.

కూటమి మేయర్ అభ్యర్థిగా బరిలో దిగిన రేలంగి శ్రీదేవి గతంలో కార్పొరేటర్ గా పనిచేశారు. ఆమె పేరు సుపరిచితం కావడం కలిసి వచ్చే అంశం. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో రాజమండ్రి సిటీ నుంచి టిడిపి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ 70 వేలకు పైగా మెజారిటీతో గెలిచారు. ఎంపీగా పురందేశ్వరి భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. మరోవైపు వైసీపీ అభ్యర్థి దాసి వెంకట్రావుకు సామాజిక వర్గ సమీకరణలు, గతంలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల మద్దతు కలిసి వచ్చే అంశాలు. కూటమికి అండగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన నేతలు కలిసికట్టుగా ప్రచారం చేస్తూ గెలుపు కోసం శ్రమిస్తున్నారు. ఇక్కడ బిజెపికి సంస్థాగత బలం తక్కువ కావడంతో.. టిడిపి, జనసేన ఓట్లు కీలకం కానున్నాయి.

ఓట్ల చీలిక..

రాజమండ్రి మేయర్ ఎన్నికల్లో ఈసారి ఓట్ల చీలిక కీలకపాత్ర పోషించబోతోంది. కాంగ్రెస్ తరపున హర్ష కుమార్ కోడలు అన్విత బరిలో ఉండడంతో సాంప్రదాయ దళిత, క్రిస్టియన్ మైనారిటీ ఓట్లు చీలే అవకాశం ఉంది. వైసిపి నేత అజరపు వాసు రెబల్గా పోటీ చేయడం వల్ల వైసిపి ఓటు బ్యాంకుకు గండి పడే ప్రమాదం ఉంది. మరోవైపు కూటమిలోని కొన్ని డివిజన్లో ఉన్న రెబల్ అభ్యర్థుల బెడద మేయర్ గా పోటీ చేస్తున్న రేలంగి శ్రీదేవి మెజారిటీపై ప్రభావం చూపే అవకాశం ఉంది. రాజమండ్రి నగర ఓటర్లు ఈసారి ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పన, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, రాబోయే గోదావరి పుష్కరాలతో నగర అభివృద్ధిని కోరుకుంటున్నారు. ఇక్కడ బిజెపి అభ్యర్థికి మేయర్ పీఠం అప్పగిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు భారీగా వస్తాయని మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఆశిస్తున్నారు. అయితే నగర శివారు ప్రాంతాల్లో మాత్రం వైసిపి పట్ల ఒక రకమైన సానుభూతి కనిపిస్తోంది.

కూటమికే అనుకూలం..

రాజమండ్రి కార్పొరేషన్ లో పరిస్థితులు గమనిస్తే మాత్రం మేయర్ పీఠం కోసం హోరాహోరీ పోరు తప్పేలా లేదు. అయితే ప్రస్తుత రాజకీయ వాతావరణం, అధికార బలం, ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ల పట్టు కారణంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థికి విజయావకాశాలు మెరుగ్గా కనిపిస్తున్నాయి. దీనికి తోడు బలమైన కాంగ్రెస్ అభ్యర్థితో పాటు వైసిపి రెబల్ అభ్యర్థి ఉండడం కూటమికి కలిసివచ్చే అంశం. కూటమి అభ్యర్థి భారీ మెజారిటీతో గెలిచే అవకాశం ఉందని ఇక్కడి పరిస్థితులు తెలియజేస్తున్నాయి.

బిస్లరీ' వెనుక కథ ఇది!



దేశవ్యాప్తంగా తమకున్న 143 ప్లాంట్లలో గోవా ప్లాంట్ ఒకటి పేర్కొన్న బిస్లరీ.. 2025 సెప్టెంబర్ 30న ఎఫ్ఎస్ఎస్ ఏఐ అధికారులు ఈ ప్లాంట్ నుంచి ఆరు నమూనాలు సేకరించారని వెల్లడించింది. ప్రాథమిక పరీక్షల్లో ఐదు నమూనాలు అన్ని ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని.. ఆరో నమూనాలో మాత్రమే లీటర్కు పది మైక్రో గ్రాముల పరిమితికి బదులుగా.. 12 మైక్రో గ్రాముల బ్రోమేట్ ఉన్నట్లు నమోదయిందని వివరించింది. దీనిపై తాము 2025 నవంబర్లో అప్పీల్ చేయడంతో ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ ఆ నవ్వు నాను రీ టెస్టింగ్ కోసం రిఫరల్ లేబరేటరీ పంపించిందని బిస్లరీ తెలిపింది.

పరిమితికి లోబడే బ్రో మేట్..: అయితే రీ టెస్టులో లాక్ పరీక్షల్లో బ్రోమేట్ ఆ నీటిలో స్థాయి పరిమితికి లోబడే ఉన్నట్లు తేలింది. కానీ అందులో పాళీ న్యూక్లియర్ ఆరోమాటిక్ హైడ్రో కార్బన్స్ ఉన్నట్లు విడిగా పేర్కొన్నారని సంస్థ వెల్లడించింది. రెండు పరీక్ష ఫలితాల మధ్య ఉన్న ఈ వ్యత్యాసం పై స్పష్టత కోసం కామస్ స్వతంత్రంగా ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ గుర్తింపు పొందిన మరో లేబరేటరీలో అదే నమూనాను పరీక్షించగా.. అందులోనూ బ్రో మేట్ స్థాయిలు నిర్దేశిత పరిమితిలోనే ఉన్నట్లు నిర్ధారణ జరిగినట్లు బిస్లరీ పేర్కొంది. స్వతంత్ర ల్యాబ్ పరీక్ష ఫలితాలను జతచేస్తూ 2026 ఫిబ్రవరి 2న ఎఫ్ ఎస్ ఏ ఐ వెస్ట్రన్ రీజనల్ ఆఫీసుకు అధికారిక లేఖ సమర్పించామని.. ఆ తరువాత తమకు ఎటువంటి సమాచారం అందలేదని బిస్లరీ స్పష్టం చేసింది. అక్కడితో అది ముగిసిన అధ్యయనమని పాము భావించినట్లు తెలిపింది.

ప్రమాణాలకు అనుగుణంగా..: కానీ ఇప్పుడు ఉన్నఫలంగా తమ సంస్థ పై దుష్ప్రచారం జరగడంపై ఆవేదన వ్యక్తం చేసింది బిస్లరీ. తాగునీటి భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని.. తమ పది దశల తయారీ ప్రక్రియలు 90కి పైగా కఠినమైన నాణ్యత పరీక్షలను నిర్వహిస్తామని స్పష్టం చేసింది. నియంత్రణ సంస్థల నిబంధనలకు అనుగుణంగా ఈ విషయాన్ని పరిష్కరించుకునేందుకు ఎఫ్ఎస్ఎస్ఏఐకి పూర్తి సహకారం అందిస్తామని తెలిపింది.. దశాబ్దాలుగా ప్రజల నమ్మకాన్ని చూడకున్న బ్రాండ్ గా బిస్లరీ నీరు తాగడానికి పూర్తి సురక్షితమని ఆ సంస్థ తన ప్రకటనలు పూర్తిగా భరోసా ఇచ్చింది.

రైస్ మిల్లర్ల దందా!



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : తెలంగాణ రైస్ మిల్లర్ల అక్రమాలపై దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. కస్టమ్ బిల్డింగ్ రైస్ పేరిట ప్రభుత్వ ధాన్యాన్ని పక్కదారి పట్టించిన అక్రమార్కులపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విచారణను వేగవంతం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ ధాన్యాన్ని కాజేసి.. బియ్యం తిరిగి అప్పగించని రైస్ మిల్లర్లపై ఈడి మరిన్ని మనీలాండరింగ్ కేసులు నమోదు చేస్తూ కఠిన చర్యలకు ఉపక్రమించింది. ప్రాథమిక అంచనాల ప్రకారం 2021-22 ఖరీఫ్ సీజన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.6700 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యం పక్కదారి పట్టినట్లు విచారణ సంస్థలు గుర్తించాయి. ఈ భారీ కుంభకోణం వెనుక ఉన్న ఆర్థిక లావాదేవీలు, అక్రమ ఆస్తుల కూడబెట్టడంపై ఈడి ప్రత్యేకంగా ఫోకస్ చేసింది.

అలా పక్కదారి..

వాస్తవానికి రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థ మిల్లింగ్ కోసం రైస్ మిల్లులకు కేటాయిస్తుంది. నిబంధనల ప్రకారం బియ్యం తయారుచేసి తిరిగి ప్రభుత్వాన్ని అప్పగించాల్సిన మిల్లర్లు ఆ ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో విక్రయించుకుని సొమ్ము చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గతంలో రాష్ట్ర విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పౌరసరఫరాల శాఖ నిర్వహించిన తనిఖీల్లో పెద్ద ఎత్తున ధాన్యం నిల్వలు మాయమైనట్లు తేలింది. రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఆ ఎఫ్ ఐ ఆర్ ల ఆధారంగా రంగంలోకి దిగిన ఈ డి.. భారీ స్థాయిలో నిధులు మళ్లింపు జరిగినట్లు ఆధారాలు సేకరించింది. దీంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

డిఫాల్టర్ రైస్ మిల్లర్లపై..

ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అధికారులు నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మెదక్ తదితర ప్రాంతాల్లోని డిఫాల్టర్ రైస్ మిల్లుల జాబితాను జల్లెడ పడుతున్నారు. ధాన్యాన్ని అమ్ముకొని ఆ డబ్బుతో బినామీ పేర్లతో కొనుగోలు చేసిన స్థిరాస్తులు, బ్యాంకు ఖాతాల వివరాలను ఆరా తీస్తున్నారు. ఇప్పటికే పలువురు బడా మిల్లర్లకు సమన్లు జారీ చేసి విచారణ జరుపుతున్నారు. అక్రమంగా సంపాదించిన ఆస్తులను జప్తు చేసే దిశగా ఈడీ కసరత్తు ముమ్మరం చేసినట్లు సమాచారం. ఇందులో కొందరు అధికారులు, రాజకీయ నేతల ప్రమేయం ఉందా? అనే కోణంలోనూ విచారణ కొనసాగుతోంది.

అక్రమార్కుల్లో ఆందోళన..

తెలంగాణలో రైస్ మిల్లర్ల దందా ఇప్పుడు ప్రకంపనలు సృష్టిస్తోంది. ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయలు నష్టం కలిగించిన రైస్ మిల్లింగ్ మాఫియా పై ఈడి దూకుడు పెంచింది. అక్రమార్కుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం బకాయిల వసూలుకు కట్టిన నిబంధనలు అమలు చేస్తుండగా.. ఇంకోవైపు ఈడి మనీ ల్యాండరింగ్ కేసులతో ఉచ్చు బిగిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ కుంభకోణానికి సంబంధించి సంచలనాలు నమోదు అయ్యే అవకాశం ఉంది. ఆస్తుల జప్తులతో పాటు అరెస్టులు కూడా జరిగే ఛాన్స్ కనిపిస్తోంది. అదే జరిగితే సంచలనం నమోదు కావడం ఖాయం.

త్రిష చుట్టూ తమిళ రాజకీయాలు!

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్ : తమిళనాడు రాజకీయాల్లో దివంగత జయలలిత ది ప్రత్యేక స్థానం. భారత రాజకీయాలను తన వైపు చూసుకునేలా చేశారు. గొప్ప ప్రభావం చూపారు. సినీ రంగం నుంచి రాజకీయాల్లో అడుగుపెట్టి అప్రతిహస విజయాలను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు ఆమె వారసురాలు అంటూ నటి త్రిష పేరు తమిళనాడు రాజకీయాల్లో మార్మోగిపోతోంది. తాజాగా త్రిష పేరుతో ఆమె మద్దతుదారులు, అభిమానులు కలిసి ఇళయ పురచ్చి తలైవి త్రిష పెరవై పేరుతో ఒక సంస్థను అధికారికంగా ప్రారంభించారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి జయలలితను అభిమానులు పురచ్చి తలైవి అని పిలుచుకునేవారు. ఇప్పుడు త్రిష కు అదే బిరుదులు తగిలించడమే కాకుండా.. జయలలిత అసలైన రాజకీయ వారసురాలు త్రిష అని అభిమానులు ముమ్మరంగా ప్రచారం ప్రారంభించారు.

రాష్ట్ర వ్యాప్తంగా పోస్టర్లు..

ఈ సందర్భంగా త్రిష భారీ పోస్టర్లు ఎక్కడికక్కడే వెలుగు చూస్తున్నాయి. త్రిష నమస్కారం పెడుతూ అచ్చం రాజకీయ నేతల ఫోజు ఇచ్చిన ఫోటోలతో కూడిన పోస్టర్లను ఈ సందర్భంగా విడుదల చేశారు. త్రిషను ప్రజా జీవితంలోకి, ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకురావడమే ఈ ఫారం ఏర్పాటు వెనుక ప్రధాన ఉద్దేశం అని నిర్వాహకులు చెబుతున్నారు. జయలలిత వారసురాలిగా త్రిష రాజకీయాల్లోకి రావాలని.. విజయ్ తో కలిసి ఆమె రాజకీయ ప్రయాణం చేయాలని ఫ్యాన్స్ నినాదాలు చేస్తున్నారు. త్వరలో తమిళనాడులో ఉప ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గం నుంచి త్రిష పోటీ చేస్తారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ సమయంలోనే ఈ సంస్థ పుట్టుకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

గత కొంతకాలంగా ఇదే తంతు..

అయితే గత కొంతకాలంగా త్రిష పేరుతో రాజకీయం నడుస్తూనే ఉంది. ఆమె పేరుతో రాజకీయపరమైన పోస్టర్లు వెలుస్తూనే ఉన్నాయి. రాష్ట్రంలో ఏదో ప్రాంతంలో త్రిష అభిమానుల పేరుతో ఇలాంటి రాజకీయ పోస్టర్లు ప్రత్యక్షమవుతూనే ఉన్నాయి. అయితే తన పేరును రాజకీయాలకు వాడుకుంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నప్పటికీ ఎక్కడ ఖండించలేదు త్రిష. సాధారణంగా తమ పేరుతో అవాస్తవ ప్రచారాలు జరిగితే సెలెబ్రిటీలు వెంటనే ఖండన ఇస్తుంటారు. కానీ ఈ విషయంలో త్రిష పూర్తిగా మౌనం వహిస్తున్నారు. ఎప్పటికైనా ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలి అని ఆమె గతంలో తన మనోగతాన్ని వెల్లడించారు. దానిని గుర్తు చేసుకుంటూ జయలలితతో ఎక్కువమంది పోలిక పెడుతున్నారు.

తెలంగాణలో గోదావరి పుష్కర శోభ!

తమ వినూత్న డిజైన్లను పంపాలని ఆయన ఆహ్వానించారు.

భారీగా నగదు బహుమతులు..

ఈ పోటీలకు సంబంధించి విజేతలకు భారీ ప్రోత్సాహకాలను ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. ఉత్తమంగా ఎంపికైన మొదటి బహుమతి విజేతకు లక్ష రూపాయలు, రెండో బహుమతి విజేతకు 50 వేల రూపాయలు, మూడో బహుమతి విజేతకు 25వేల రూపాయల చొప్పున నగదు పురస్కారాలను అందించనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు కామ్ రూపొందించిన లోగో తో పాటు ట్యాగ్లైన్ ను కలిపి నవంబర్ 30లోగా.. స్త్రశీఘ్రుతీఱజూబంష్ట్రన్ఘుతీఘ-శ్రీబ్స్త్రఏస్త్రఘుఱశ్రీ.ఘశీఏ అనే మెయిల్ ఐడి కి



పంపాలని అధికారులు సూచించారు.

అధికారిక చిహ్నంగా..

రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన ఈ లోగో, 2027 గోదావరి పుష్కరాలకు అధికారిక చిహ్నంగా నిలవనుంది. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 7 వరకు మొత్తం 12 రోజులపాటు గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, గోదావరి నది వైభవం ఉట్టిపడేలా ఈ డిజైన్లు ఉండాలని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ పుష్కరాలకు దేశం నలుమూలల నుంచి సుమారు 8 కోట్ల మంది భక్తులు తరలి వస్తారని తెలంగాణ ప్రభుత్వం అంచనా వేస్తోంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పుష్కర స్నానాలు, వసతి, రవాణా, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా గోదావరి తీరం వెంబడి 67 ప్రధాన ప్రాంతాలను ప్రభుత్వం గుర్తించింది.

ఉత్తరాంధ్రలో జనసేన పాగా!

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఉత్తరాంధ్ర పై జనసేన ఫుల్ ఫోకస్ పెట్టిందా? బలం పెంచుకోవాలని భావిస్తోందా? తమ స్థానం సుస్థిరం చేసుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోందా? ఆ విషయంలో సక్సెస్ అయ్యిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. 2029లో సీట్లు పెంచుకునేందుకు గట్టి ప్రయత్నాల్లో ఉన్నట్లు అర్థం అవుతోంది. ఉభయగోదావరి జిల్లాల తర్వాత ఇప్పుడు ఉత్తరాంధ్ర పైనే ఆ పార్టీ ఫోకస్ చేయడం వెనుక భవిష్యత్తు వ్యూహం ఉన్నట్లు స్పష్టమౌతోంది. జిల్లా పరిషత్తులతో పాటు మేయర్ పదవులు, మున్సిపల్ చైర్మన్ పదవులను ఒక వ్యూహం ప్రకారమే ఆ పార్టీ కోరుతోంది అని అర్థమవుతోంది.

క్రమేపి బలం పెంచుకొని..

2024 సార్వత్రిక ఎన్నికల్లో 100% స్ట్రైక్ రేటుతో అద్భుత విజయం సాధించింది జనసేన. పొత్తులో భాగంగా 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేన పోటీ చేసింది. మొత్తం అందరూ గెలిచారు. గెలిచిన 21 మందిలో ఉత్తరాంధ్ర నుంచి ఆరుగురు ఉన్నారు. అయితే ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో సైతం ప్రాతినిధ్యం పెంచుకుంది జనసేన. విజయవాడ మేయర్ అభ్యర్థిగా జనసేన నుంచి బరిలో దిగిన వంగవీటి రాధాకృష్ణ భారీ విజయాన్ని దక్కించుకున్నారు. ఏలూరు మేయర్ స్థానాన్ని సైతం సొంతం చేసుకుంది జనసేన. కాకినాడ తో పాటు శ్రీకాకుళం మేయర్ పదవుల కోసం గట్టి పట్టుదలతో ఉంది. మరోవైపు ఉత్తరాంధ్రలో మూడు జడ్పీ స్థానాలు జనసేన ఖాతాలో పడ్డాయి. శ్రీకాకుళం జడ్పీ తో పాటు పార్వతీపురం మన్యం సైతం జనసేనకి దక్కింది.

పెరుగుతున్న ప్రాతినిధ్యం..

పార్వతీపురం మన్యం జిల్లాకు సంబంధించి పాలకొండలో ఆ పార్టీ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. ఈ జిల్లాలో మొత్తం 15 జడ్పీటీసీలు ఉంటే అందులో టిడిపి 7, వైసీపీ 5, జనసేన ఇది చోట్ల గెలిచాయి. ఇదే జిల్లాలో సాలూరు మున్సిపల్ చైర్మన్ పీఠం జనసేనకి దక్కింది. పాలకొండ మున్సిపల్ చైర్ పర్సన్ స్థానం జనసేన దక్కించుకుంది. అనకాపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పీఠాన్ని జనసేన తమ ఖాతాలో వేసుకుంది. మరోవైపు అనకాపల్లి, ఎలమంచిలి నియోజకవర్గాల్లో జనసేన ఎమ్మెల్యేలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇలా ఉత్తరాంధ్రలో మూడు ఉమ్మడి జిల్లాల్లో బలం పుంజుకుంది జనసేన. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. నిర్ణయాత్మక శక్తిగా మారింది.

జెన్సన్ హువాంగ్ ఆన్ డ్యూటీ!

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచవ్యాప్తంగా సంచలనమే..

జెన్సన్ హువాంగ్ నిష్క్రమణ ప్రపంచవ్యాప్తంగా ఒక సంచలనం. కేవలం లైంగిక ఆరోపణల నేపథ్యంలో ఆయన పై వేటు పడింది. అయితే ఇప్పుడు పునర్ నియామకం జరగడం ఆశ్చర్యకర విషయం. అమెరికా ప్రభుత్వంలోని అత్యున్నత స్థాయి అధికారుల నుంచి తమకు కీలక సమాచారం అందిందని బోర్డు తన ప్రకటనలో పేర్కొంది. ఆ సమాచారం ఆధారంగా హువాంగ్ తిరిగి సీఈవోగా బాధ్యతలు చేపట్టడం వల్ల అమెరికా జాతీయ భద్రతకు ఎలాంటి ముప్పు లేదని బోర్డు పూర్తి విశ్వాసంతో ఉన్నట్లు స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సైతం హువాంగ్ పునర్ నియామకాన్ని స్వాగతించారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ, ఎన్విడియా శ్రేయస్సు కోసం ఆయన నాయకత్వం అవసరమని పేర్కొనడం విశేషం.

బోర్డు సైతం విశ్వాసం..

బోర్డు సైతం జెన్సన్ హువాంగ్ పట్ల ప్రగాఢ నమ్మకాన్ని ప్రకటించింది. కంపెనీని నడిపించడానికి ఆయన సరైన వ్యక్తి అని స్పష్టం చేసింది. ఆయన తిరిగి రావడం వాటాదారులు, ఉద్యోగులు, భాగస్వామ్యులు, వినియోగదారుల ప్రయోజనాలకు ఎంతో మేలు చేస్తుందని ఎన్విడియా తెలిపింది. జెన్సన్ పై తమకు పూర్తి నమ్మకం ఉందని.. ఆయన నాయకత్వంలో కలిసి పని చేసేందుకు ఎదురు చూస్తున్నామని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ క్లిష్ట సమయంలో తాత్కాలిక సీఈవోగా అద్భుతమైన సేవలు అందించిన కొల్లెట్ క్రాస్ కు బోర్డు కృతజ్ఞతలు తెలిపింది. ఆమె యొక్క పై ఎన్విడియా చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ బాధ్యతల్లో కొనసాగుతారని స్పష్టం చేసింది.



కోటి ఓట్లు.. 90 సీట్లు!

ప్రతి గడపకు తీసుకెళ్లడం ద్వారా కోటి ఓట్ల మైలురాయి సులభంగా చేరుకోవచ్చని ధీమాతో ఉన్నారు.

సీఎం కీలక నినాదం..

ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఉన్నత స్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి దీని పైనే ఎక్కువగా దృష్టి పెట్టారు. పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ.. కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపాలని భావిస్తున్నారు. ఈ పదం క్యాచీగా ఉండడంతో నేతలంతా ఇదే పాత పాడడం మొదలుపెట్టారు. ఇప్పుడు అందరూ దీని గురించే మాట్లాడుతున్నారు. సీఎం రేవంత్ ఇచ్చిన ఈ కొత్త టార్గెట్ ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ఒక దారి చూపినట్లు అయింది. ఎట్టి పరిస్థితుల్లో గులాబీ పార్టీకి, కాషాయ దళానికి అవకాశం ఇవ్వకూడదని గట్టి ప్రయత్నమే జరుగుతోంది. మరి అది ఎంతవరకు సక్సెస్ అవుతుందో చూడాలి.





సెప్టిక్ ట్యాంక్‌లో విషవాయువులు..
క్లీనింగ్ కు దిగి ముగ్గురు మృతి

బాచుపల్లి దినేష్ ఆరిక్ అపార్ట్‌మెంట్‌లో ఘటన

సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ చేస్తూ ముగ్గురు కార్మికులు మృతి

విషవాయువులు పీల్చి ఊపిరాడక ప్రాణాలు కోల్పోయిన వైనం

మృతులు శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారిగా గుర్తింపు

మృతదేహాలను బయటకు తీసిన హైడ్రా, ఫైర్ సిబ్బంది

హైదరాబాద్‌లోని బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఓ అపార్ట్‌మెంట్‌లోని సెప్టిక్ ట్యాంక్‌ను శుభ్రం చేసేందుకు లోపలికి దిగిన ముగ్గురు కార్మికులు విషవాయువులు పీల్చి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బాచుపల్లి పరిధిలోని ఏపీఆర్ ఎన్‌క్లేవ్, దినేష్ ఆరిక్ అపార్ట్‌మెంట్‌లో ఈ దుర్ఘటన జరిగింది. మృతులను శ్రీకాకుళం జిల్లాకు చెందిన పవన్ యల్లా (20), కె. షణ్ముఖరావు అలియాస్ సుమన్ (26), సురేష్ (24)గా గుర్తించారు. బతుకుదెరువు కోసం నగరానికి వచ్చిన ముగ్గురు యువకులు ఇలా అర్ధాంతరంగా మృతి చెందడంతో వారి కుటుంబాల్లో తీవ్ర శోకం అలుముకుంది. దినేష్ ఆరిక్ అపార్ట్‌మెంట్ యాజమాన్య సంఘానికి, 'హెచ్‌ఆర్ ఇన్విరో' అనే ప్రైవేట్ కాంట్రాక్టు సంస్థకు మధ్య సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరిచే పనులకు సంబంధించి ఒప్పందం ఉంది. అపార్ట్‌మెంట్ ప్రతినిధుల అభ్యర్థన మేరకు సదరు సంస్థ సిబ్బంది తరచూ ఇక్కడ క్లీనింగ్ పనులు నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా హెచ్‌ఆర్ ఇన్విరో సంస్థకు చెందిన ముగ్గురు కార్మికులు సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయడానికి అపార్ట్‌మెంట్‌కు వచ్చారు. పని ప్రారంభించే క్రమంలో ఒకరి తర్వాత ఒకరు ట్యాంకు లోపలికి దిగారు. అయితే ట్యాంక్ లోపల తీవ్రమైన విషవాయువులు పేరుకుపోయి ఉండటంతో వారు ఊపిరాడక స్పృహతప్పి పడిపోయారు. ఎంతసేపటికీ వారు బయటకు రాకపోవడంతో తోటి సిబ్బంది, స్థానికులు తీవ్ర ఆందోళనకు గురై పోలీసులకు, అత్యవసర విభాగాలకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే హైడ్రా ఎస్ఎఫ్ఓ శ్రీనివాస్ నేతృత్వంలోని డీఆర్ఎఫ్ (డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) బృందాలు, అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ట్యాంక్ లోపల దట్టమైన విషవాయువులు వ్యాపించి ఉండటంతో సహాయక చర్యలు క్లిష్టంగా మారాయి. అయినప్పటికీ హైడ్రా, ఫైర్ సిబ్బంది సంయుక్తంగా శ్రమించి, పాతాళకాంత వంటి ప్రత్యేక రెస్క్యూ పరికరాల సాయంతో ముగ్గురి మృతదేహాలను ట్యాంక్ నుంచి బయటకు తీశారు. సెప్టిక్ ట్యాంక్‌లో నిల్వ ఉన్న ప్రమాదకరమైన విషపూరిత వాయువులను పీల్చడం వల్లే ఊపిరాడక వారు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.

వంగవీటి అభిమానుల్లో జోష్!

తర్వాత రెండుసార్లు పోటీ చేసి ఓడిపోయారు. వివిధ పార్టీలు మారుతూ చివరకు జనసేన లో చేరి మేయర్ అయ్యారు. దీంతో వంగవీటి అభిమానుల్లో ఒక రకమైన జోష్ నెలకొంది. నగర మేయర్ గా ఎన్నికైన రాధాకృష్ణ అంబేద్కర్ కళావేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన పేరు గురించి ప్రధానంగా చర్చ నడిచింది.

కొత్తగా రాధాకృష్ణన్..

వాస్తవానికి వంగవీటి రాధాకృష్ణ అని ఆయనను పిలుస్తుంటారు. అయితే మేయర్ గా ప్రమాణ స్వీకారం చేసిన పత్రంలో మాత్రం పేరు వేరేగా ఉంది. ఆయన తన పేరును వంగవీటి రాధాకృష్ణ అని కాకుండా.. వంగవీటి రాధాకృష్ణన్ అని చదివారు. ఆయనకు తల్లిదండ్రులు పెదనాన్న రాధాకృష్ణమూర్తి పేరు కలిసి వచ్చేలా పేరు పెట్టారు. అయితే ఆయన తమిళనాడులోని ఊటీ స్కూల్లో చదువుకునే సమయంలో.. అక్కడి రికార్డుల్లో ఆయన పేరును రాధాకృష్ణన్ గా నమోదు చేశారు. అలా నమోదు కావడంతో రాధాకృష్ణన్ గాని కొనసాగుతూ వస్తోంది. వివిధ సందర్భాల్లో సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ లలో సైతం రాధాకృష్ణన్ గానే ఉంది. అంతేకాదు ఎన్నికల ప్రచార సమయంలో కూడా కొంతమంది రాధాకృష్ణన్ గా ప్రస్తావించారు. కాబట్టి ఆయన పేరు రాధాకృష్ణ కాదు.. రాధాకృష్ణన్.

మంచి నేపథ్యం..

ఉమ్మడి ఏపీ రాజకీయాల్లో వంగవీటి మోహన్ రంగాది ప్రత్యేక స్థానం. కాపు సామాజిక వర్గంతో పాటు అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారు. అప్పట్లోనే ఎన్నో ప్రజా పోరాటాలు చేశారు.



1988లో దారుణ హత్యకు గురయ్యారు. అప్పటికి రాధాకృష్ణ చిన్నవాడు. అప్పట్లో టిడిపి ప్రభుత్వం ఉండగా ఈ ఘటన జరిగింది. అందుకు అప్పటి టిడిపి 1989లో జరిగిన ఎన్నికల్లో మూల్యం చెల్లించుకుంది. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి వంగవీటి మోహన్‌రంగా పేరు వినిపిస్తూనే ఉంటుంది. అయితే చాలా చిన్న వయసులోనే 2004లో అసెంబ్లీకి ఎన్నికయ్యారు రాధాకృష్ణ. పాదయాత్ర చేసిన రాజశేఖర్ రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీలో చేరి పోటీ చేశారు. అయితే 2009 ఎన్నికల నాటికి ఆయన కాంగ్రెస్ పార్టీని వీడి ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. అటు తరువాత మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరి 2014 ఎన్నికల్లో పోటీ చేశారు. అక్కడ కూడా ఓటమి ఎదురయింది. 2019 ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీలో చేరారు. మొన్నటి వరకు అదే పార్టీలో ఉండి జనసేనలోకి జంప్ అయ్యారు. ఆ పార్టీ నుంచి మేయర్ అభ్యర్థిగా పోటీ చేసి ఘనవిజయం సాధించారు.

కృష్ణా నీళ్ల పంచాయితీ.. రేవంత్‌పై కవిత ఫైర్

తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని కవిత ఆరోపణ

అనుమతులు లేకుండా ఏపీ నీటిని తరలిస్తోందని విమర్శ

సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని చంద్రబాబుకు విజ్ఞప్తి



కృష్ణా నదీ జలాల వివాదంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఆంధ్రప్రదేశ్ ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా నీటిని మళ్లించుకుపోతోందని ఆమె ఆరోపించారు. ఈ విషయంలో చొరవ చూపి, న్యాయబద్ధమైన నీటి పంపిణీకి సహకరించాలని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఆమె విజ్ఞప్తి చేశారు. సోమవారం రాజమహేంద్రవరంలో ఓ మిత్రుడి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి గట్టిగా వ్యవహరించకపోవడం వల్లే ఈ దుస్థితి తలెత్తిందని, ప్రజల ఆగ్రహం ఏపీ నేతలపై కాకుండా రాష్ట్ర ప్రభుత్వంపైనే ఉందని ఆమె పేర్కొన్నారు. విభజన చట్టం ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్ మార్గదర్శకాలను ఇరు రాష్ట్రాలు కచ్చితంగా పాటించాలని, చట్టబద్ధంగా, శాంతియుతంగా ఈ సమస్యను పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు.



తన సహాయకుడి అకాల మరణం
పట్ల కేసీఆర్ దిగ్భ్రాంతి

రోడ్డు ప్రమాదంలో కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడు మహేందర్ రెడ్డి మృతి

తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన కేసీఆర్

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన వ్యక్తిగత సహాయకుడు మహేందర్ రెడ్డి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మహేందర్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం తెలిసిందే. అతడి మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కేసీఆర్ భరోసా ఇచ్చారు. మహేందర్ రెడ్డి మరణవార్త తెలియగానే కేసీఆర్ తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. వెంటనే అంత్యక్రియల ఏర్పాట్లను దగ్గరుండి చూసుకోవాలని మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్‌ను ఆదేశించారు. అధినేత ఆదేశాల మేరకు సంతోష్ కుమార్.. ఇతర పార్టీ నేతలు, కేసీఆర్ వ్యక్తిగత సిబ్బందితో కలిసి మహేందర్ రెడ్డి స్వగ్రామమైన బందనకల్‌కు చేరుకున్నారు. అక్కడ మహేందర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో సంతోష్ కుమార్ స్వయంగా పాడె మోశారు. మహేందర్ రెడ్డితో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. శోకసంద్రంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. మహేందర్ రెడ్డి కుటుంబాన్ని కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకుంటారని స్పష్టం చేశారు. మహేందర్ రెడ్డికి తండ్రి, చెల్లెలు, నాయనమ్మ ఉన్నారని.. వారి బాధ్యతను పార్టీ తీసుకుంటుందని తెలిపారు.

తిరుమల యాత్రికులకు టీటీడీ
'శ్రీవారి యాత్ర సురక్ష' బీమా పథకం

దేశంలో ఇలాంటి పథకం అమలు చేస్తున్న తొలి దేవస్థానంగా టీటీడీ

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ), భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ)తో కలిసి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'శ్రీవారి యాత్ర సురక్ష' పథకం కింద తొలి విడత పరిహారాన్ని పంపిణీ చేసింది. తిరుమల యాత్రకు వచ్చి సహజ మరణం పొందిన ఏడుగురు భక్తుల కుటుంబ సభ్యులకు మంగళవారం చెక్కులను అందజేసింది. తిరుమలలోని సుధర్మ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 26 మధ్య కాలంలో మరణించిన భక్తుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి, ఎల్ఐసీ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. దొరైస్వామి సంయుక్తంగా ఈ చెక్కులను పంపిణీ చేశారు. పరిహారం అందుకున్న వారిలో తమిళనాడుకు చెందిన నాలుగు, తెలంగాణకు చెందిన రెండు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక కుటుంబం ఉన్నాయి. గత రెండు నెలల్లో తిరుమలలో మొత్తం 17 మంది యాత్రికులు మరణించారని, మిగిలిన అర్హులైన కుటుంబాలకు కూడా త్వరలోనే పరిహారం అందజేస్తామని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ పథకం కింద, యాత్ర సమయంలో భక్తులు సహజంగా మరణిస్తే వారి కుటుంబానికి రూ. 2 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందుతుంది.

GHMC
hmda
Growing Global
TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035

Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 బుధవారం 25-11-2026

ఎనిమిది నెలలుగా రోడ్డుపైనే డ్రైనేజీ ప్రవాహం

అధికారుల నిర్లక్ష్యంపై ప్లకార్డులతో నిరసన
అమీన్‌పూర్ ప్రధాన రహదారిపై మురుగునీరు
సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి
అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ డిమాండ్

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 24: అమీన్‌పూర్ ప్రధాన రహదారిపై డ్రైనేజీ సమస్య ఎనిమిది నెలలుగా పరిష్కారానికి నోచుకోకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీవాసులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ.. గత ఆరు నుంచి ఎనిమిది నెలలుగా బంధంకొమ్ము వద్ద మురుగునీరు ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మురుగునీటి కారణంగా పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోందని, దోమల బెడద పెరిగి చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని తెలిపారు. పాదచారులు, వాహనదారులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్య పరిష్కారం కోసం పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఆన్‌లైన్‌లో గ్రీవెన్స్ నమోదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని విమర్శించారు. ప్రజలు క్రమం తప్పకుండా ఆస్తిపన్నులు చెల్లిస్తున్నా కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అమీన్‌పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌తో పాటు సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు తక్షణమే స్పందించి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో అసోసియేషన్ సభ్యులు విష్ణు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.





వ్యవసాయ బోరు మోటార్ వైరు చోరీ ఇద్దరు నిందితుల అరెస్ట్

కేసును ఛేదించిన పుల్కల్ పోలీసులు

కట్టింగ్ ప్లేయర్, వైరు, రూ.15 వేల నగదు స్వాధీనం

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 24: వ్యవసాయ బోరు మోటార్‌కు సంబంధించిన విద్యుత్ వైరు చోరీ కేసును పుల్కల్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి చోరీకి ఉపయోగించిన కట్టింగ్ ప్లేయర్, మిగిలిన విద్యుత్ వైరు, రూ.15 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 18న చక్రియాల్ గ్రామానికి చెందిన రోళ్ళపాటి బేతాల్ తన వ్యవసాయ పొలం వద్ద స్టార్టర్ నుంచి బోరు మోటార్‌కు వెళ్లే విద్యుత్ వైరు గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు పుల్కల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం అనుమానితులను విచారించగా శివ్వంపేట గ్రామానికి చెందిన కుమ్మరి శివకుమార్ (23), దూదేకుల సమీర్ (19) కలిసి ఈ చోరీకి పాల్పడినట్లు వెల్లడైంది. నిందితులు చక్రియాల్ గ్రామంలోని వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి, ఒకరు రోడ్డు వద్ద కాపలాగా ఉండగా మరొకరు కట్టింగ్ ప్లేయర్‌తో బోరు మోటార్ విద్యుత్ వైరు కత్తిరించి చోరీ చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. అనంతరం చోరీ చేసిన వైరును ఇద్దరూ సమానంగా పంచుకొని జల్సాలకు ఖర్చు చేశారు. వీరిలో ఒకరు తన వాటాకు వచ్చిన వైరును పాత సామాన్ల వ్యాపారికి విక్రయించగా రూ.16 వేల నగదు వచ్చింది. అందులో ఖర్చు చేసిన రూ.వెయ్యి మినహా మిగిలిన రూ.15 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే చోరీకి ఉపయోగించిన కట్టింగ్ ప్లేయర్, మిగిలిన వైరు కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితులైన కుమ్మరి శివకుమార్, దూదేకుల సమీర్‌లను అరెస్ట్ చేసి గౌరవ న్యాయస్థానంలో హాజరుపరిచారు. వ్యవసాయ పొలాలు, బోరు మోటార్లు, విద్యుత్ పరికరాల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పుల్కల్ పోలీసులు సూచించారు.

కార్తిక పౌర్ణమి వేడుకల్లో భక్తిపారవశ్యం.. శివాలయానికి పోటెత్తిన భక్తులు

జ్వాలాతోరణం.. ఆకాశదీపం కార్యక్రమాలతో మార్మోగిన శ్రీ ప్రాచీన శివరామక్షేత్రాలయం



మునుగోడు క్రైమ్ మిర్రర్, నవంబర్ 24: కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ ప్రాచీన శివరామక్షేత్రాలయం భక్తజన సందోహంతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చనలు చేసి, ఆలయ ప్రాంగణంలో మహిళలు దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి నిర్వహించిన జ్వాలాతోరణం, ఆకాశదీపం కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జ్వాలాతోరణం సందర్భంగా పార్వతీ రామలింగేశ్వర స్వామివార్లకు పల్లకీసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా హరహర మహాదేవ.. -శంభో శంకర.. ఓం నమః శివాయ నామస్మరణతో మార్మోగింది-. శివమాల దీక్ష స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి, నరసింహగౌడ్ దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ తమ శిష్యబృందంతో కలిసి స్వామివార్లకు పంచామృత అభిషేకాలు, విశేష పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అయ్యప్ప స్వాములు, గ్రామ పెద్దలు, మాజీ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తిక పౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - ఐక్యంగా కృషి చేయాలి

బ్లాక్, డివిజన్, మున్సిపల్ స్థాయిల్లో పార్టీ బలోపేతానికి కృషి ....బండి రమేష్





కూకట్ పల్లి, నవంబర్ 24 (క్రైమ్ మిర్రర్): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం సోమవారం ఘనంగా జరిగింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులతో ఈ ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బ్లాక్, డివిజన్, మున్సిపల్ స్థాయిల్లో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు. విభేదాలు విడిచి, ఒక్కటిగా ముందుకు సాగితే ఏ ఎన్నికల్లోనైనా విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, డిసిసి కార్యవర్గ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కొత్త హంగులతో ఎయిర్‌పోర్ట్ కాలనీ మెయిన్ రోడ్డు

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి.. హర్షం వ్యక్తం చేసిన కాలనీ వాసులు





గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ఎయిర్‌పోర్ట్ కాలనీ మెయిన్ రోడ్డు కొత్త రూపు సంతరించుకుంది. స్థానికుల రాకపోకలకు ఎంతో కీలకమైన ఈ రహదారి నిర్మాణ పనులు రెండు విడతల్లో పూర్తయ్యాయి. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో మాజీ కౌన్సిలర్ అమృత సుధాకర్ రెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. మొదటి విడతలో భాగంగా ఛత్రపతి శివాజీ విగ్రహం నుంచి బూడిద శంకరయ్య ఇంటి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టగా, రెండో విడతలో భాగంగా ఓఆర్ఆర్ సమీపం నుంచి ఛత్రపతి శివాజీ విగ్రహం వరకు మిగిలిన రహదారి పనులను పూర్తి చేశారు. దీంతో ఎయిర్‌పోర్ట్ కాలనీ ప్రధాన రహదారి మొత్తం కొత్త రూపును సంతరించుకుంది. చాలాకాలంగా రోడ్డు సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీ వాసులకు ఈ పనులు పూర్తికావడంతో ఉపశమనం లభించింది. రహదారి నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు, చొరవ తీసుకున్న మాజీ కౌన్సిలర్ అమృత సుధాకర్ రెడ్డికి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్ట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ తేరేటి కుమార్ ముదిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ వై. సురేష్ గౌడ్, ఎయిర్‌పోర్ట్ కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అనుప చెన్నయ్య ముదిరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాచమల్ల గణేష్, నందు, వసంతం మహేష్ తదితరులు పాల్గొన్నారు. రోడ్డు నిర్మాణ పనులు పూర్తికావడంతో ఎయిర్‌పోర్ట్ కాలనీకి చెందిన చిన్నలు, పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు మరింత చొరవ చూపాలని ఈ సందర్భంగా స్థానికులు ఆకాంక్షించారు.



ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కంది ప్రదీప్‌కు ఘనంగా సన్మానం

మందమర్రి టౌన్ నవంబర్ 24 క్రైమ్ మిర్రర్: కాంగ్రెస్ పార్టీ మందమర్రి పట్టణ ఎస్సీ సెల్ నూతన కమిటీలో జనరల్ సెక్రటరీగా నియమితులైన కంది ప్రదీప్ కుమార్‌ను పట్టణ యువజన కాంగ్రెస్ నాయకులు శాలువాతో మంగళవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్మిక, గనుల శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు మందమర్రి పట్టణ ఎస్సీ సెల్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనకం రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో కంది ప్రదీప్ కుమార్‌ను ఎస్సీ సెల్ పట్టణ జనరల్ సెక్రటరీగా నియమించారని తెలిపారు. ఈ సందర్భంగా కంది ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. తనపై నమ్మకంతో ఎస్సీ సెల్ పట్టణ జనరల్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనను సన్మానించి అభినందించిన యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, మూడారపు శేఖర్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి బియ్యపు రవికిరణ్, రెడ్డి రాజుల సాయికిరణ్, ఒజ్జ గణేష్, ఎండీ రహీం, మధు, ఎండీ యాసిన్, రిత్విక్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు

ఆసరా పెన్షన్ మంజూరుతో ఆర్థిక ఇబ్బందుల నుంచి ఊరట



మందమర్రి టౌన్ నవంబర్ 24 క్రైమ్ మిర్రర్: పట్టణంలోని 20వ వార్డుకు చెందిన సునాకర్ మల్లేష్‌కు ఆసరా పెన్షన్ మంజూరు కావడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన ప్రమాదంలో నడుముకు గాయం కావడంతో నడవలేని పరిస్థితి ఏర్పడిందని, అప్పటి నుంచి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. తన పరిస్థితిని గుర్తించి ఆసరా పెన్షన్ మంజూరు చేయించడంలో సహకరించిన రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెన్షన్ మంజూరు కావడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, ఈ ఆర్థిక సహాయం తన జీవనోపాధికి ఎంతగానో ఉపయోగపడుతుందని, కుటుంబ ఆర్థిక పరిస్థితికి కొంత ఊరట లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా తనకు పెన్షన్ మంజూరు కావడానికి ప్రత్యేక చొరవ తీసుకొని సహకరించిన మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బుర్ర ఆంజనేయులు గౌడ్‌లకు సునాకర్ మల్లేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కార్తీక పౌర్ణమి వేళ కృష్ణగిరి పాదాలగుట్టపై గురుగ్రహ శివలింగానికి విశేష అభిషేకాలు

తెలంగాణలోనే మొట్టమొదటి గురుగ్రహ శివలింగం.. భక్తులతో కిటకిటలాడిన రాధాకృష్ణ ఆలయ క్షేత్రం





క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం గుబ్బడి పెద్దపురంలోని కృష్ణగిరి పాదాలగుట్టపై వెలసిన గ్రహదోష నివారణ శ్రీ గురుగ్రహ శివలింగానికి భక్తులు విశేష అభిషేక పూజలు నిర్వహించారు. శంకర్‌పల్లి, చేవెళ్ల మండలాలతో పాటు హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉదయం శివలింగ స్థాపన దాతలు వంశీధర్ రెడ్డి, వాణి, అంజలి రెడ్డి, కందివనం నరసింహారెడ్డి, పెద్దబావి పోచయ్య, కార్తీక్--స్నేహ దంపతులు పంచామృతాలు, పసుపుతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు, మహిళలు, అంతప్పగూడ, ఎల్లకొండ, సంకేపల్లి, తంగేడుపల్లి, కౌకుంట్ల, నారేగూడ, పూలపల్లి తదితర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ క్షేత్ర కారకులు, శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు, బీజేపీ ఎండోమెంట్స్ సెల్ రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ ఆర్. నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నరేష్ కుమార్ మాట్లాడుతూ గురుగ్రహ శివలింగానికి అభిషేకం చేయడం భక్తులకు ఎంతో అదృష్టమని పేర్కొన్నారు. గురువారం రోజున ఈ శివలింగానికి పసుపుతో అభిషేకం చేసి, పసుపు రంగు పూలు, వస్త్రాలతో అలంకరించి పసుపు వర్ణానికి సంబంధించిన నైవేద్యాలు సమర్పించడం విశేషమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఇలాంటి గురుగ్రహ శివలింగం ప్రత్యేకత కలిగి ఉందని, శివలింగం కింద ధన్వంతరి యంత్రం, రుద్ర యంత్రం, శీతలాదేవి యంత్రం, గురుగ్రహ బృహస్పతి యంత్రాలను ప్రతిష్ఠించినట్లు వివరించారు. ఈ క్షేత్ర అభివృద్ధికి హిందూ ధార్మిక సంఘాలు తమ పూర్తి మద్దతు, సహకారం అందిస్తాయని నగరానికి చెందిన హిందూ జనజాగృతి, హనుమాన్ చాలీసా హైదరాబాద్ టీం, గ్లోబల్ హిందూ ఫౌండేషన్, రాష్ట్రీయ శివాజీ సేన, ధర్మ రక్షణ సేవ, ధార్మిక పరిషత్ ప్రతినిధులు తెలిపారు. బీజేపీ ఎండోమెంట్స్ సెల్ ధార్మిక విభాగం రాష్ట్ర జాయింట్ కన్వీనర్ దేవి ప్రసాద్, చేతన్, మౌనిక రెడ్డి, మల్లికార్జున్ తదితరులు మాట్లాడుతూ కృష్ణగిరి పాదాలగుట్టను పవిత్ర పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ క్షేత్రానికి సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే అధికారులు, పోలీసు యంత్రాంగం, జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపి ఆలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంగలి రవి తన తండ్రి నర్సింలు, తల్లి లక్ష్మి పేరిట అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులు సంప్రదాయబద్ధంగా గిరి ప్రదక్షిణ, భజనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అమెరికా బాబు ఆరన్నవ్ కోసం ప్రత్యేక అభిషేకం.

కృష్ణగిరి పాదాలగుట్టపై మరో ప్రత్యేక పూజా కార్యక్రమం కూడా నిర్వహించారు. సనాతన కృష్ణగిరి పాదాలగుట్ట రాధాకృష్ణ ఆలయ క్షేత్ర అభివృద్ధి కోసం రూ. 10,000 విరాళం అందించిన నవీన్--సంధ్య దంపతుల కుమారుడు ఆరన్నవ్‌కు మాటలు చక్కగా రావాలని ఆకాంక్షిస్తూ కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అభిషేక పూజలు చేయించారు. ఆలయ క్షేత్ర కారకులు ఆర్. నరేష్ కుమార్ ఆధ్వర్యంలో గురుగ్రహ శివలింగానికి అభిషేకం నిర్వహించి బాలుడి ఆరోగ్యం, అభివృద్ధి కోసం భగవంతుడిని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామ లక్ష్మయ్య, ఆర్. ముదిరాజ్ జంగయ్య, భూపతిరెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, ఆర్. రాజు, రాములు గౌడ్, శ్రీశైలం గౌడ్, మరాఠీ శీను, హరికృష్ణ, వెంకటేష్ గౌడ్, బైండ్ల జగదీష్, సుధాకర్ యాదవ్, ప్రశాంత్, ఆర్. సురేష్, ఆర్. కుమార్, ఆర్. ఆంజనేయులు, కే. ఇంద్ర గౌడ్, కే. మాధవ్ గౌడ్, శేఖర్, నవాబుపేట మండల బీజేపీ అధ్యక్షుడు చంద్రకాంత్, జనశక్తి రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, అతిథి గోశాల నిర్వాహకులు శ్రీహరి గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రమేష్, మల్లేశం, గోపాల్, బలిజ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గోవింద నామస్మరణలతో మార్మోగిన జగద్గిరిగుట్ట

వేలాది మంది భక్తులతో వైభవంగా గిరి ప్రదక్షిణ.. ప్రదక్షిణలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, సత్యసాయి భక్తులు



కుత్బుల్లాపూర్, నవంబర్ 24 (క్రైమ్ మిర్రర్): పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, ఉప దేవాలయాల ఆవరణలో గిరి ప్రదక్షిణలు మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శివ స్వాములు, అయ్యప్ప స్వాముల తో పాటు భక్తులు వేల సంఖ్యలో పాల్గొనడంతో జగద్గిరిగుట్ట ప్రాంతం గోవింద నామస్మరణతో మారు మోగింది. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన గిరి ప్రదక్షిణ 9 గంటల వరకు దాదాపు 3 గంటల పాటు భక్తులు ఉత్సాహంగా నిర్వహించారు. అంగరంగ వైభవంగా జరిగిన గిరిప్రదక్షిణ వేడుకలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా స్థానిక నాయకులు, భక్తులు, వ్యాపార సంస్థల యజమానులు పాల్గొని ఐక్యతను చాటుకున్నారు. ప్రదక్షిణల అనంతరం కొలుకుల జగన్ తో పాటు భక్తులు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొలుకుల జగన్ మాట్లాడుతూ ఈ సంవత్సరము నుండి ప్రతి సంవత్సరము కార్తీక పౌర్ణమి రోజున గిరి ప్రదక్షణ లను నిర్విరారంగా కొనసాగిస్తామని అన్నారు. కొందరు స్వార్థ రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాల కోసం ఇంత గొప్ప బృహత్తర కార్యక్రమాన్ని ఆపడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దైవాన్ని రాజకీయాలతో ముడి పెట్టవద్దని జగన్ సూచించారు. ఆలయ అభివృద్ధికి తాను ఎల్లవేళల కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు, అయ్యప్ప, శివ స్వాములకు, వ్యాపార సంస్థ యజమానులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, గుడిమెట్ల సురేష్ రెడ్డి,జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన మాజీ చైర్మన్లు వేణు యాదవ్, సుధాకర్ రావు, యువ నాయకులు కొలుకుల జైహింద్, పార్శీ ప్రకాష్ గుప్తా, పల్లె దత్తాత్రేయ, సయ్యద్ రషీద్, పున్నారెడ్డి, జనార్ధన్, సురేష్ రెడ్డి, రమేష్ గుప్తా,తేరాల శ్రీనివాస్ గుప్తా, రేగూరి ప్రవీణ్ గుప్తా, పల్ల వెంకటరెడ్డి, పాపయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, పాపిరెడ్డి, కైలాసం గుప్తా, గణేష్, బిక్షపతి, తారా సింగ్, ప్రభాకర్, ఇంద్ర గౌడ్, తోక యాదగిరి, సుధాకర్ రావు, మనోజ్,నాని,విట్టల్, నరసింహారెడ్డి, మల్లికార్జున్, శివ రుద్రా, మంజుల, శోభ, శాంతి,బాలు, రాజేష్,వినోద్,రఘు, విగ్నేష్, సంపత్ రెడ్డి, సునీల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

మహిళా ప్రొఫెసర్ తేజశ్రీ అరెస్ట్.. కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

ఆమరణ నిరాహార దీక్ష రెండో రోజు పోలీసుల చర్య..

సంఘీభావం తెలిపిన విద్యార్థి నాయకులు, పరిశోధక విద్యార్థుల అరెస్ట్

గండిపేట(క్రైమ్ మిర్రర్): బాధిత మహిళా ప్రొఫెసర్ తేజశ్రీ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రెండో రోజు కొనసాగుతున్న సమయంలో పోలీసులు ఆమెను బలవంతంగా అదుపులోకి తీసుకుని కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమెకు సంఘీభావం తెలుపుతూ నిరసనలో పాల్గొన్న డా. సల్లా సౌజన్య, విద్యార్థి నాయకుడు, పీహెచ్‌డీ పరిశోధక విద్యార్థి రాజ్‌కుమార్ తదితరులను కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థి రాజ్‌కుమార్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై నిరసనకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఆయనను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకునే క్రమంలో దాడి చేశారని, ఈ ఘటనలో ఆయన దుస్తులు సైతం చిరిగిపోయాయని ఆరోపించారు. శాంతియుతంగా తమ నిరసనను తెలియజేస్తున్న విద్యార్థుల పట్ల పోలీసులు ఇలాంటి చర్యలకు పాల్పడటం ఆందోళనకరమని పేర్కొంటూ పోలీసుల తీరును ఖండించారు.





మరోవైపు అరెస్టయిన వారికి సంఘీభావం తెలిపేందుకు డా. కె. పవన్ చంద్రారెడ్డి, సత్యమూర్తి, రాజు, మణి తదితరులతో పాటు రాజ్‌కుమార్ తల్లిదండ్రులు కూడా కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అరెస్టయిన వారి పరిస్థితిని తెలుసుకుని వారికి మద్దతుగా నిలిచారు. మహిళా ప్రొఫెసర్ తేజశ్రీ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష, ఆమె అరెస్ట్, సంఘీభావం తెలిపిన విద్యార్థి నాయకుల అరెస్టులతో ఈ వ్యవహారం మరింత చర్చనీయాంశంగా మారింది. బాధితురాలి సమస్యను పరిష్కరించడంతో పాటు నిరసన తెలిపే హక్కును గౌరవించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



నాగండ్ల శ్రీనివాసరావు దంపతుల మృతి తీవ్రంగా కలచివేసింది

రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

కొండాపురంలో మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: కొండాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాగండ్ల శ్రీనివాసరావు – రమాదేవి దంపతులు ఇటీవల రెండు రోజుల వ్యవధిలోనే ఒకరి తర్వాత ఒకరు మరణించడం తనని ఎంతో కలచివేసిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని కొండాపురం గ్రామంలో నాగండ్ల శ్రీనివాసరావు – రమాదేవి చిత్రపటాల వద్ద ఘన నివాళులు అర్పించారు. వారి ఇద్దరు కూతుళ్లు సౌజన్య – శరత్, ప్రవంతి – అశోక్ చంద్ర, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనివాస రావు గారితో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, ఆయన లోటు తీర్చలేనిదని తెలిపారు. వారి కుటుంబానికి.. తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు తోట వీరభద్రం, పలువురు సర్పంచ్ లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో కూకట్ పల్లి నేతల భేటీ

కూకట్ పల్లిలో పార్టీ బలోపేతంపై చర్చ - కార్యాచరణ ప్రణాళికపై సూచనలు స్వీకరణ



కూకట్ పల్లి, నవంబర్ 24 (క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ గురించి విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి, పార్టీ ప్రతిష్టను పెంచడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళిక గురించి చర్చించడం జరిగింది. తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై పీసీసీ అధ్యక్షుల సూచనలు, సలహాలు తీసుకున్నారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు కూకట్ పల్లి నేతలకు పలు కీలక సూచనలు చేశారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని, ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని, కార్యకర్తల్లో సమన్వయం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి. నాగిరెడ్డి మరియు బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు పాల్గొన్నారు. అనంతరం పీసీసీ అధ్యక్షులకు నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

పాన్ షాప్ కిషన్ చొరవతో సూరారం చౌరస్తాలో గుంతలకు మరమ్మతులు





కుత్బుల్లాపూర్, నవంబర్ 24 (క్రైమ్ మిర్రర్): సూరారం చౌరస్తాలో ఇటీవల రహదారి మరమ్మతులు చేపట్టినప్పటికీ, నామమాత్రంగా పైపైనే పూడ్చడంతో కొద్ది రోజులకే మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గమనించిన పాన్ షాప్ కిషన్ సంబంధిత కమిషనర్ అనురాగ్‌కు ఫోన్ చేసి సమస్యను వివరించారు. దీనిపై కమిషనర్ వెంటనే స్పందించి రహదారిపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయించారు. సమస్యపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకున్న కమిషనర్‌కు పాన్ షాప్ కిషన్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా కిషన్ పేర్కొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 బుధవారం 25-11-2026

జర్నలిస్టు కుటుంబానికి టిడబ్ల్యూజేఎఫ్ అండ

నవతెలంగాణ రిపోర్టర్ జగన్ కుటుంబానికి లక్ష 12వేల ఆర్థిక సహాయం

అన్ని విధాలుగా అండగా ఉంటాం.. రాష్ట్ర నాయకత్వం భరోసా



మంచాల(క్రైమ్ మిర్రర్): విధి నిర్వహణలో భాగంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చిన, జర్నలిస్టు కుటుంబం ఆపదలో ఉంటే ఆదుకోవాల్సిన బాధ్యత, తోటి జర్నలిస్టులదేనని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నిరూపించింది. రంగారెడ్డి జిల్లా మంచాల మండలానికి చెందిన నవతెలంగాణ దినపత్రిక రిపోర్టర్, జగన్ ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడంతో, విషాదంలో మునిగిన ఆయన కుటుంబానికి సంఘం అండగా నిలిచింది. మంగళవారం రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు జగన్ కుటుంబాన్ని పరామర్శించి, ఒక లక్ష 12 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రెసిడెంట్ పి. రాంచందర్, ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య మాట్లాడుతూ.. జగన్ కుటుంబం ఒంటరిది కాదని, జర్నలిస్టుల సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకునేందుకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొనే సమస్యలతోపాటు, వారి కుటుంబాలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలవడం సంఘం బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే పేదరికం, ఆర్థిక ఇబ్బందులు, అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, జగన్ జీవితంలో ముందుకు సాగారని నాయకులు గుర్తుచేశారు. విద్యార్థి, యువజన సంఘాల్లో పనిచేస్తూ ప్రజా సమస్యలపై పోరాడిన ఆయన, సామాజిక బాధ్యతతో ప్రజా ఉద్యమాల్లోనూ చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. జర్నలిజాన్ని కేవలం ఉపాధి మార్గంగా కాకుండా, ప్రజాసేవకు ఒక వేదికగా భావించి పనిచేశారని కొనియాడారు. నిరుపేదలు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, తన వార్తల ద్వారా వెలుగులోకి తీసుకువచ్చి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో జగన్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రజల గొంతుకగా నిలుస్తూ తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల కోసం చేసిన సేవలు, సమాజం పట్ల చూపిన నిబద్ధత చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. జగన్ ఆశయాలను, ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అభిప్రాయపడ్డారు. జగన్ కుటుంబానికి ప్రస్తుతం అందించిన సహాయం కొంతైనా ఊరటనిస్తుందని, ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, జర్నలిస్టు కుటుంబానికి తోటి జర్నలిస్టులు అండిస్తున్న నైతిక భరోసా అని నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తమ సంఘం కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శేరిబాయ్ గణేష్, జిల్లా కార్యదర్శి మైల సైదులు, ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్షుడు సిలివేరు యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిగే రఘు, రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్, జగదీష్, నిరంజన్, సీనియర్ నాయకులు హాసిమ్, జిల్లా కమిటీ సభ్యులు పి. వెంకటేష్, మణి, క్రాంతి, అంజి, సహాయ కార్యదర్శి ఎర్ర లింగం, ఉపాధ్యక్షులు కందుకూరి నగేష్, పి. శ్రీనివాస్, శివ, బాలరాజు, గిరికాంత్, శ్రీశైలం, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: విద్యుత్ లైన్ల నిర్వహణ, చెట్ల కొమ్మల తొలగింపు, లైన్ మార్పిడి పనుల కారణంగా బుధవారం కల్వకుర్తి పట్టణంతో పాటు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ జానకిరాంనాయక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11 కేవీ కల్వకుర్తి టౌన్-2 (కొత్త) ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ లైన్ల నిర్వహణ పనులు చేపట్టనున్నారు. దీంతో బస్ డిపో, పోలీస్ స్టేషన్, బస్టాండ్, శివాజీ చౌక్, హనుమాన్ నగర్ నుంచి సిలార్పల్లి వరకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. అదేవిధంగా 33 కేవీ శిర్సనగండ్ల ఫీడర్ షిఫ్టింగ్ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ పనుల కారణంగా హైదరాబాద్ చౌరస్తా నుంచి హరిహర టౌన్‌షిప్ వరకు దేవరకొండ ప్రధాన రహదారిపై ఉన్న 11 కేవీ కన్యకా పరమేశ్వరి ఫీడర్ పరిధిలోని డీటీఆర్‌లకు అనుసంధానమైన వినియోగదారులతో పాటు 11 కేవీ రామనగర్ తండా ఏజీఎల్ ఫీడర్ పరిధిలోని వినియోగదారులకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. కావున సంబంధిత ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ శాఖ చేపట్టే నిర్వహణ పనులకు సహకరించాలని ఏఈ జానకిరాంనాయక్ కోరారు.

అడవి ఒడిలో వైభవంగా వెలిశాల మల్లన్న కల్యాణం



మంచిర్యాల,నవంబర్ 24 (క్రైమ్ మిర్రర్): మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని అటవీ ప్రాంతంలో ప్రకృతి అందాల నడుమ కొలువైన శ్రీ వెలిశాల మల్లికార్జున స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కార్తీక మాసం సందర్భంగా ఘనంగా నిర్వహించారు. పోటు ప్రతాపరెడ్డి, దేవేంద్ర, కీర్తి ప్రియా, శృతి ఆధ్వర్యంలో వేడుకలు సంప్రదాయబద్ధంగా జరిగాయి.ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పట్నాలు వేసి పూజలు నిర్వహించారు. డోలు వాయిద్యాలు, సంప్రదాయ ఆచారాల నడుమ స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. వేదమంత్రాలు, భక్తుల శివనామస్మరణతో అటవీ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అన్నప్రసాదం అందజేశారు. ప్రకృతి ఒడిలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

రాజ్యాంగ దినోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

బహుజనులు భారీ సంఖ్యలో తరలిరావాలి..

డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మైలారం ప్రదీప్ కుమార్ (టక్కు) పిలుపు



గండిపేట(క్రైమ్ మిర్రర్): నవంబర్ 26న బహుజన్ సేనా ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాజ్యాంగ దినోత్సవ సభకు సంబంధించిన పోస్టర్‌ను డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మైలారం ప్రదీప్ కుమార్ (టక్కు) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బహుజనులు తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు వాటి పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నవంబర్ 26న నిర్వహించనున్న రాజ్యాంగ దినోత్సవ సభను విజయవంతం చేయడానికి బహుజనులందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడం, హక్కుల పట్ల చైతన్యం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బహుజన సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత, ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నిర్వాహకులు ఆహ్వానించారు.

కార్తీక పౌర్ణమి వేడుకలు.. ఉసిరి చెట్టు కింద దీపారాధన

మణికొండ ఎల్లమ్మ ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. మహిళల సామూహిక భోజనాలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మణికొండలోని లాంకో హిల్స్ సమీపంలో ఉన్న శ్రీ ఎల్లమ్మ ఆలయంలో మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసంలో ఉసిరి చెట్టుకు ఉన్న విశిష్టతను అనుసరించి ఆలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్టు కింద మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం దీపాల వెలుగులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మహిళలంతా కలిసి భక్తిప్రపత్తులతో దీపారాధన నిర్వహించి, కుటుంబాల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం మహిళలందరూ కలిసి సామూహిక భోజనాలు చేశారు. కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తిభావంతో పాటు మహిళల మధ్య ఐక్యత, పరస్పర ఆత్మీయతను చాటిచెప్పేలా ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు ఇటువంటి కార్యక్రమాలు మహిళల మధ్య స్నేహసంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని పాల్గొన్న మహిళలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ డైరెక్టర్ లక్ష్మీశ్రీ, షకీలా రెడ్డి, బిందు, ప్రభావతి తదితరులతో పాటు మణికొండకు చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం పట్ల మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

అర్ధరాత్రి వేళ కూడా ఆగని న్యాయపోరాటం

ప్రొఫెసర్ తేజశ్రీ ఆమరణ నిరాహార దీక్షకు విద్యార్థి నాయకుల సంఘీభావం



గండిపేట(క్రైమ్ మిర్రర్): న్యాయం కోసం, మహిళల భద్రత కోసం మహిళా ప్రొఫెసర్ తేజశ్రీ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష అర్ధరాత్రి వేళ కూడా కొనసాగుతోంది. గడ్డకట్టే చలిని సైతం లెక్కచేయకుండా చిమ్మచీకటిలో ఆమె చేస్తున్న పోరాటానికి విద్యార్థి నాయకులు అండగా నిలుస్తూ సంఘీభావం ప్రకటించారు. యూనివర్సిటీలో మహిళలకు భద్రత కల్పించడంతో పాటు విసి ఆల్దాస్జానైయా డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆల్దాస్జానైయా అధికార హోదాల్లో కొనసాగడం వల్ల వ్యవస్థకు నష్టం జరుగుతోందని వారు విమర్శించారు. ఒకవైపు అర్ధరాత్రి చలి తీవ్రత పెరుగుతున్నా, మరోవైపు తన డిమాండ్ల సాధన కోసం ప్రొఫెసర్ తేజశ్రీ దీక్షను కొనసాగించడం పలువురి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆమెకు న్యాయం జరిగే వరకు విద్యార్థి సమాజం అండగా ఉంటుందని విద్యార్థి నాయకులు స్పష్టం చేశారు.



నెక్నంపూర్‌లో బిల్డర్ల బ్లాస్టింగ్‌తో స్థానికుల్లో భయాందోళన

నివాస భవనాలకు ముప్పు పొంచి ఉందంటూ బీఆర్ఎస్ నాయకుల క్షేత్రస్థాయి పరిశీలన

గండిపేట(క్రైమ్ మిర్రర్): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నార్సింగి సర్కిల్, నెక్నంపూర్ డివిజన్ అలకాపూర్ రోడ్ నంబర్ 13లో నూతన భవన నిర్మాణం కోసం ఈ.ఏ.పి.ఎల్, ల్యాంసమ్ బిల్డర్స్ చేపడుతున్న పేలుళ్ల (బ్లాస్టింగ్) కార్యకలాపాలు స్థానిక నివాసితులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. నిర్మాణ పనుల్లో భాగంగా నిర్వహిస్తున్న పేలుళ్ల వల్ల చుట్టుపక్కల నివాస భవనాలు, ఆస్తులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మంగళవారం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు నిర్మాణ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్,బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, షేక్ ఆరిఫ్, మాల్యాద్రి నాయుడు, విజయలక్ష్మి, రాజేంద్రప్రసాద్, దేవి ప్రియ, యాలాల కిరణ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బ్లాస్టింగ్ కార్యకలాపాలు చేపట్టే ముందు పరిసర ప్రాంతాల నివాసితులకు ముందస్తుగా సమాచారం అందించాలని బిల్డర్లకు సూచించారు. చుట్టుపక్కల ఉన్న నివాస భవనాలు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలకు ఎలాంటి నష్టం కలగకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బహిరంగంగా ఇష్టానుసారంగా పేలుళ్లు నిర్వహించకుండా, ప్రకంపనల తీవ్రతను తగ్గించే నియంత్రిత బ్లాస్టింగ్ పద్ధతులను మాత్రమే అనుసరించాలని కోరారు. అలాగే పేలుళ్ల కారణంగా సమీపంలోని భవనాలకు ఇప్పటికే ఏమైనా నష్టం వాటిల్లి ఉంటే శాస్త్రీయంగా అంచనా వేయించి, బాధితులకు న్యాయం చేసేలా అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. నిర్మాణ సంస్థలు తమ వ్యాపార ప్రయోజనాల కంటే ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే బిల్డర్లు నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలను బీఆర్ఎస్ నాయకులు వ్యక్తం చేశారు. ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర గనులు, భూగర్భశాస్త్ర శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి నిర్మాణ ప్రాంతాన్ని తనిఖీ చేయాలని కోరారు. బ్లాస్టింగ్‌కు అనుమతులు, భద్రతా ప్రమాణాలు, బిల్డర్లు పాటిస్తున్న నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించి, ఉల్లంఘనలు ఉన్నట్లయితే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజల భద్రతకు భరోసా కల్పించే వరకు ఈ అంశాన్ని వదిలిపెట్టబోమని, సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతూ నివాసితుల హక్కులు, ఆస్తుల పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 25-11-2026
7

అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన గూడెం

600 మంది భక్తులకు మాలధారణ.. ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న ఆలయ ప్రాంగణం

భక్తుల భద్రతకు పటిష్ట పోలీసు బందోబస్తు





మంచిర్యాల,నవంబర్ 24 క్రైమ్ మిర్రర్: కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ పరిసరాలు అయ్యప్ప శరణుఘోషతో మార్మోగాయి. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ చక్రవర్తుల పురుషోత్తమాచార్యుల గురుస్వామి నేతృత్వంలో సుమారు 600 మంది అయ్యప్ప భక్తులు పవిత్ర మాలధారణ చేసి దీక్షను స్వీకరించారు. అయ్యప్ప నామస్మరణలు, శరణుఘోషల నడుమ భక్తిశ్రద్ధలతో నిర్వహించిన మాలధారణ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. ఈ సందర్భంగా గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమాచార్యులు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష అనేది కేవలం మాలధారణకే పరిమితం కాదని, ఆత్మనిగ్రహం, క్రమశిక్షణ, సమానత్వం, సేవాభావం, ఆధ్యాత్మిక చింతనకు ప్రతీక అని పేర్కొన్నారు. దీక్షా సమయంలో ప్రతి భక్తుడు నియమ నిష్ఠలను పాటిస్తూ సాత్విక జీవనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సత్యం, ధర్మం, అహింసకు ప్రాధాన్యతనిస్తూ కులమత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవించాలని పిలుపునిచ్చారు.

భక్తుల భద్రతకు పటిష్ట పోలీసు బందోబస్తు

కార్తీక పౌర్ణమి జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా మంగళవారం గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి, అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంతో పాటు రాయపట్నం గోదావరి ఘాట్ వద్ద బందోబస్తు ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, నిరంతర నిఘా వంటి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా గోదావరి ఘాట్ వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు తక్షణమే స్పందించేలా రక్షణ చర్యలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, లక్సెట్టిపేట సీఐ రమణమూర్తి, బెల్లంపల్లి వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ఐ సురేష్, దండేపల్లి ఎస్ఐ రాజవర్ధన్ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అచ్చంపేట సభకు వెల్దండ కాంగ్రెస్ సన్నాహాలు.. 52 బస్సుల్లో జన సమీకరణ

1,600 మంది మహిళలతో పాటు పురుషులను తరలించేందుకు ఏర్పాట్లు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ): అచ్చంపేటలో నవంబర్ 26న నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు వెల్దండ మండలం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావాలని వెల్దండ మండల కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు..మంగళవారం వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్పంచ్ మట్నా యాదమ్మ వెంకటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు హరికిషన్ నాయక్, సింగిల్ విండో వైస్ చైర్మన్ బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. అచ్చంపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే మద్దిమడుగులో లంబాడీల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు వెల్దండ మండలం నుంచి సభకు జన సమీకరణ



చేపడుతున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల నుంచి 1,600 మంది మహిళలను 32 బస్సుల్లో, పురుషులను మరో 20 బస్సుల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ప్రతి గ్రామం నుంచి మహిళా సంఘాలకు ఒక బస్సు, పురుషులకు మరో బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులన్నీ సమన్వయంతో పనిచేసి అచ్చంపేట సభకు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హమీద్, వెల్దండ మండల ఎల్‌హెచ్‌పీఎస్ అధ్యక్షుడు నర్సింగ్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ రఘుపతి నాయక్, నరేష్ నాయక్, ఈదులపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణాలు..

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం!.. 115/1 సర్వే నంబర్‌లో నిర్మాణాలు జరుగుతున్నాయంటూ స్థానికుల ఆరోపణలు

ఫిర్యాదులు చేసినా స్పందన లేదని ఆవేదన.. ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని డిమాండ్



గండిపేట్,(క్రైమ్ మిర్రర్) : ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉంది.కానీ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఊరగుట్ట ప్రాంతంలో ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.సర్వే నంబర్ 115/1లోని ప్రభుత్వ స్థలంలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు జరుగుతున్నట్లు కనిపిస్తున్నా సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయి.

ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదా?

ఊరగుట్ట ప్రాంతంలోని ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు జరుగుతున్న విషయాన్ని స్థానికులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెబుతున్నారు.అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ స్థలాన్ని కాపాడాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు అందినప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్మాణాల వెనుక ఉన్న వాస్తవాలను గుర్తించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

సర్వే చేస్తే అసలు విషయం బయటపడుతుందా?

సర్వే నంబర్ 115/1లోని స్థలం ప్రభుత్వ భూమా? దాని విస్తీర్ణం ఎంత? ప్రస్తుతం అక్కడ జరుగుతున్న నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై రెవెన్యూ అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.భూమి హద్దులను అధికారికంగా గుర్తించి,నిర్మాణాలపై విచారణ చేపడితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వ భూమి అని నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారులు స్పందించేది ఎప్పుడు?

ప్రభుత్వ స్థలాల పరిరక్షణలో నిర్లక్ష్యం జరిగితే భవిష్యత్తులో భూములు అన్యాక్రాంతమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి సర్వే నంబర్ 115/1లోని స్థలాన్ని పరిశీలించి,అక్రమ నిర్మాణాల ఆరోపణలపై విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.







నేడు సంగారెడ్డి లో జగ్గారెడ్డి కుమారుడి భరత్ సాయి రెడ్డి వివాహం

వేడుకకు ముస్తాబైన గంజ్ మైదాన్

పెళ్లి కొడుకును ఆశీర్వదించేందుకు తరలివచ్చిన ప్రముఖులు ప్రజలు

నేడు సీఎం రేవంత్ రెడ్డి సహా రాజకీయ ప్రముఖుల హాజరు

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 24: టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన కుమారుడు భరత్ సాయి రెడ్డి, పాలక్ పటేల్ వివాహ వేడుకకు సంగారెడ్డిలోని గంజ్ మైదాన్ ముస్తాబైంది. మంగళవారం పెళ్లి వేడుకల నేపథ్యంలో భరత్ సాయి రెడ్డిని పెళ్లి కొడుకుగా ఆశీర్వదించేందుకు ప్రముఖులు, బంధుమిత్రులు, ప్రజలు పెద్ద సంఖ్యలో జగ్గారెడ్డి నివాసానికి తరలివచ్చారు. దీంతో జగ్గారెడ్డి ఇంట సందడి వాతావరణం నెలకొంది. బుధవారం జరగనున్న వివాహ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరుకానున్నట్లు సమాచారం. రాజకీయ ప్రముఖుల రాక నేపథ్యంలో వివాహ వేడుకకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

సూర్య గిరిపై అమ్మవారి దివ్య దర్శనం!

కార్తీక పౌర్ణమి వేళ ఎల్లమ్మ తల్లి చల్లని చూపు కోసం పోటెత్తిన భక్తులు

పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్న భక్తులు.. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్





మహేశ్వరం ప్రతినిధి క్రైమ్ మిర్రర్: కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలో స్వయంభువై వెలిసిన శ్రీ సూర్య గిరి ఎల్లమ్మ ఆలయం భక్తి పారవశ్యంతో నిండిపోయింది. చంద్రుడి వెన్నెల్లో అమ్మవారి దర్శనం కోసం వేలాది మంది భక్తులు తరలివచ్చారు.తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకొని, అమ్మవారికి పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి నామస్మరణతో గిరి ప్రాంతమంతా మారుమోగిపోయింది. దీపాల కాంతులతో ఆలయం దేదీప్యమానంగా వెలిగిపోయింది.కార్తీక మాసం కావడంతో భక్తులు ఆలయం ముందు దీపారాధన చేశారు. మరికొందరు పుట్టలో పాలు పోసి అమ్మవారిని దర్శించుకుని తమ కోరికలు తీర్చుకోవాలని వేడుకున్నారు.కార్తీక పౌర్ణమి రోజున అమ్మవారిని దర్శించుకుంటే సకల కోరికలు నెరవేరుతాయని, కష్టాలు తొలగిపోతాయని భక్తులు విశ్వాసంతో చెబుతున్నారు. అందుకే చిన్నా పెద్దా తేడా లేకుండా కుటుంబ సమేతంగా వచ్చి మొక్కులు తీర్చుకున్నారు.అయితే భక్తుల రద్దీతో ఆలయానికి వెళ్లే దారిలో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయినా.. అమ్మ దర్శనం కోసం భక్తులు ఎలాంటి ఇబ్బందినీ లెక్క చేయలేదు. కాలినడకన కూడా శ్రీ సూర్య గిరి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ నిర్వాహకులు, స్థానికులు భక్తులకు తాగునీరు, అన్నదానం వంటి సేవలు అందించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 బుధవారం 25-11-2026



మాజీ మంత్రి హరీష్‌రావును కలిసిన శంషాబాద్ బీఆర్ఎస్వీ నాయకుడు మలిగోల రాఘవేందర్

గండిపేట(క్రైమ్ మిర్రర్): బీఆర్ఎస్వీ బలోపేతానికి నిరంతరం కష్టపడి పని చేస్తామని శంషాబాద్ బీఆర్ఎస్వీ నాయకుడు మలిగోల రాఘవేందర్ అన్నారు. మంగళవారం రాష్ట్ర మాజీ మంత్రి హరీష్‌రావును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాజీ మంత్రితో చర్చించారు. అనంతరం మలిగోల రాఘవేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా మోసం చేస్తూ వస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమాల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను ముప్పుతిప్పలు పెడుతుందన్నారు. కనీస సౌకర్యాలు సైతం కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలను కలుపుకోని ముందుకు సాగుతున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఆయన అన్నారు.

నాంపల్లిలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



క్రైమ్ మిర్రర్ నాంపల్లి: నాంపల్లి మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం ఆవరణలో, శివకేశవా దేవాలయం ఆవరణలో, శ్రీ సీతారామచంద్ర సమేత హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా చండీ హోమం రుద్రహోమం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక భక్తులు మండలం కేంద్రానికి వచ్చే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ బ్రాహ్మణ పురోహితుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ రుద్రాభిషేకం హోమం ఘనంగా చేశారు. సాయంకాలం సమయంలో ఆలయానికి వచ్చిన భక్తులు కార్తీక పౌర్ణమి సందర్భంగా అనేక కార్తీక దీపాలను వెలిగించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం దేవాలయం అర్చకులు ఉప్పల యశ్వంత్ శర్మ, రాఘవేంద్ర శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి శివాలయం చైర్మన్ మాజీ ఉపసర్పంచ్ గణేష్, స్వామి భక్తులు పరంధాములు భారతమ్మ దంపతులు, శ్రీ భక్త మార్కండేయ స్వామి వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు అక్క భువనేశ్వర్, చేనేత సహకార సంఘం చైర్మన్ నక్క యాదమ్మ దంపతులు, పిల్లల మరి కిరణ్, వీరమళ్ల అనూష, పిల్లల రంగయ్య, కర్నాటి శ్రీహరితో పాటు అనేక మంది భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.



ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమాతో రాష్ట్రంలో కోటి మందికి పైగా ఆర్థిక భరోసా: మంత్రి వివేక్ వెంకటస్వామి

గంగారం గ్రామంలో 450 కుటుంబాలకు భీమా.. 20 ఇందిరమ్మ ఇళ్ల తక్షణ మంజూరు

రాజీవ్ ఆరోగ్యశ్రీతో రూ.10 లక్షల ఉచిత వైద్యం.. ఆన్‌లైన్‌లో పారదర్శకంగా భీమా నమోదు: కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల నవంబర్ 24 (క్రైమ్ మిర్రర్): :రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 'ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా' పథకాన్ని ప్రారంభించిందని కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంగళవారం మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం గంగారం గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం నమోదు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ అజ్మత్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పేదల సంక్షేమం కోసం 'గరీబీ హటావో' నినాదంతో ఇందిరమ్మ ఇళ్లు, అసైన్డ్ భూముల పంపిణీ వంటి చారిత్రాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. గతంలో రైతులకు మాత్రమే పరిమితమైన రైతు భీమా పథకాన్ని మరింత విస్తరించి, రాష్ట్రంలో కోటి మందికి పైగా ప్రజలకు జీవిత భీమా భద్రత కల్పించేలా ప్రభుత్వం ఈ నూతన పథకాన్ని అమలు చేస్తోందన్నారు. గంగారం గ్రామంలో సుమారు 450 కుటుంబాలకు ఈ పథకం ద్వారా భీమా సౌకర్యం అందుతుందని, కుటుంబంలో సంపాదించే వ్యక్తికి అనుకోని ప్రమాదం సంభవించి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా చితికిపోకుండా రూ.5 లక్షల భీమా పరిహారం అందిస్తామని వెల్లడించారు. గత పదేళ్ల తర్వాత గంగారం గ్రామానికి మొదటి విడతలో 28 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 25 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. గ్రామంలో ఇంకా 35 ఇళ్లు అవసరమని అధికారులు గుర్తించారని, అందులో 20 ఇళ్లను తక్షణమే మంజూరు చేయిస్తామని, మిగిలిన 15 ఇళ్లను 3--4 నెలల్లో సమీక్షించి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

సంక్షేమ పథకాలు.. నియోజకవర్గ అభివృద్ధి: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కోసం ప్రభుత్వం ఇప్పటివరకు ఆర్టీసీకి సుమారు రూ.9 వేల కోట్లు చెల్లించిందని, పేదలకు సన్నబియ్యం పంపిణీ కోసం రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తోందని మంత్రి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు వారంలో 5 రోజులు ఇడ్లీ, పూరీ, సెట్ దోశ, ఉప్మా వంటి అల్పాహారాన్ని అందిస్తున్నామని, విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. గంగారం గ్రామాభివృద్ధికి ఇప్పటికే రూ.50 లక్షల వరకు సీఎస్ఆర్, ఇతర నిధులు సమకూరాయని, వచ్చే ఏడాది మరో రూ.15 నుంచి 20 లక్షలు మంజూరు చేయిస్తానన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, హైమాస్ట్ లైట్లు, మిషన్ భగీరథ ద్వారా నిరంతర తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంగారం నుంచి ఊతుపల్లి వరకు రూ.3 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయిందని, చెన్నూర్ నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.70 కోట్లు, హామ్ కింద సుమారు రూ.80 కోట్లు, ఆర్&బీ ద్వారా రూ.63 కోట్లు, గోదావరి పుష్కరాల పనులకు రూ.70 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అలాగే సోమనపల్లి ప్రాంతంలో రూ.200 కోట్లతో 2,500 మంది విద్యార్థులకు వసతి సౌకర్యంతో కూడిన పాఠశాల నిర్మాణం చేపడుతున్నామని, 20 మంది వైద్యుల మంజూరుతో చెన్నూర్‌లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయి త్వరలో ప్రారంభం కానుందని చెప్పారు. అభివృద్ధి పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆన్‌లైన్‌లో పారదర్శకంగా భీమా నమోదు: కలెక్టర్

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం నమోదు ప్రక్రియ జిల్లావ్యాప్తంగా కొనసాగుతోందని, రేషన్ కార్డులో నమోదై ఉన్న 18 నుంచి 59 ఏళ్ల వయస్సు కలిగిన కుటుంబ సభ్యులలో ఒక సంపాదించే వ్యక్తిని భీమా కోసం ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. భీమా పొందే వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందుతుందని, నామినీలుగా ఉండే కుటుంబ సభ్యులు తమకు అందవలసిన పరిహార వాటాలను నిర్ణయించి అధికారులకు తెలియజేయాలని సూచించారు.నమోదు పూర్తయిన వెంటనే దరఖాస్తుదారు మొబైల్‌కు భీమా పొందే వ్యక్తి, నామినీలు, పరిహార వాటాల వివరాలతో కూడిన సందేశం వస్తుందని, ఈ ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లో అత్యంత పారదర్శకంగా జరుగుతోందని చెప్పారు. ఇప్పటికే రైతు భీమా, మత్స్యకారులు, గీత కార్మికులకు సంబంధించిన ఇతర భీమా పథకాల వివరాలను సేకరించి ఇందులో సమగ్రంగా నమోదు చేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి కుటుంబం సంతృప్త స్థాయిలో నమోదు చేసుకునేలా గ్రామాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఎవరైనా మిగిలిపోతే మండల కార్యాలయంలో నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.





రిపోర్టర్ జగన్ కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ అండ

రూ.1.12 లక్షల ఆర్థిక సాయం అందజేత.. అన్ని విధాలుగా అండగా ఉంటాం: రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ పి. రాంచందర్, ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య

క్రైమ్ మిర్రర్, మంచాల: రిపోర్టర్ జగన్ ఆకస్మిక మరణంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. గుండెపోటుతో ఆయన మృతి చెందడం జర్నలిస్టు లోకంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకత్వం, రంగారెడ్డి జిల్లా కమిటీ జగన్ కుటుంబానికి అండగా నిలిచింది. మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.1 లక్షా 12 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసింది. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు శేరిబాయ్ గణేష్, జిల్లా కార్యదర్శి మైల సైదులు, డివిజన్ అధ్యక్షుడు సిలివేరు యాదగిరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి. రాంచందర్, బసవపున్నయ్య మాట్లాడుతూ.. జగన్ కుటుంబం ఒంటరిది కాదని, జర్నలిస్టుల సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబానికి అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. జగన్ చిన్ననాటి నుంచే పేదరికం, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమించారని నాయకులు గుర్తుచేశారు. విద్యార్థి, యువజన సంఘాల్లో పనిచేస్తూ ప్రజా సమస్యలపై పోరాడారని, సామాజిక బాధ్యతతో ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని కొనియాడారు. జర్నలిస్టు వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా ప్రజాసేవకు ఒక వేదికగా భావించి పనిచేసిన వ్యక్తి జగన్ అని పేర్కొన్నారు. నిరుపేదలు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన వార్తల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చి, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రజల గొంతుకగా నిలిచి తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. జగన్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల కోసం ఆయన చేసిన సేవలు, సమాజం పట్ల చూపిన నిబద్ధత చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఒక జర్నలిస్టు కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు తోటి జర్నలిస్టులు, సంఘాలు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అందించిన రూ.1.12 లక్షల ఆర్థిక సహాయం కుటుంబానికి కొంత ఊరటనిస్తుందని, భవిష్యత్తులోనూ అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జగన్ ఆశయాలను, ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు గుడిగే రఘు, రాజశేఖర్, జగదీష్, నిరంజన్, సీనియర్ నాయకులు హాసిమ్, జిల్లా కమిటీ సభ్యులు పి. వెంకటేష్, మణి, క్రాంతి, అంజి, ఎర్ర లింగం, కందుకూరి నగేష్, పి. శ్రీనివాస్, శివ, బాలరాజు, గిరికాంత్, శ్రీశైలం, సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి హామీని నెరవేరుస్తున్నాం.. వృద్ధుల పెన్షన్ రూ. 4 వేలకు పెంచాం: గల్లా మాధవి

దివ్యాంగులకు రూ.6 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15 వేలు పెన్షన్ అందిస్తున్నామన్న మాధవి

రాబోయే ఐదేళ్లలో పెన్షన్ల కోసం రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడి

అర్హతే ప్రాతిపదికగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టీకరణ

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తూ, సంక్షేమం, అభివృద్ధిని సమతుల్యంగా ముందుకు తీసుకెళుతోందని టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. అమరావతిలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. "గత ప్రభుత్వం లో పెన్షన్లను ఏడాదికి రూ.250 చొప్పున పెంచితే, కూటమి ప్రభుత్వం రాగానే వృద్ధుల పెన్షన్‌ను ఏకంగా రూ.4,000కు పెంచి పేదలకు అండగా నిలిచింది" అని ఆమె అన్నారు. అలాగే దివ్యాంగులకు ఇచ్చే పెన్షన్‌ను రూ.6,000కు, మంచానికే పరిమితమైన బాధితులు, కిడ్నీ, తలసేమియా రోగులకు అందించే మొత్తాన్ని రూ.15,000కు పెంచి ఆయా కుటుంబాలను ఆదుకుంటున్నామని వివరించారు. రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీ కోసం ప్రభుత్వం రాబోయే ఐదేళ్ల కాలంలో సుమారు రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేయనుందని మాధవి వెల్లడించారు. గత ప్రభుత్వం పెన్షన్లను రాజకీయ లబ్ధి కోసం వాడుకుందని ఆరోపిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాలతో సంబంధం లేకుండా కేవలం అర్హతనే ప్రాతిపదికగా తీసుకుని లబ్ధిదారులకు సంక్షేమం అందిస్తోందని స్పష్టం చేశారు. "పెన్షన్‌ను ఓట్ల కోసం ఇచ్చే తాయిలంగా కాకుండా పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా మార్చిన ఘనత చంద్రబాబుదే" అని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సంజీవని పథకాన్ని ముందుకు తెస్తున్నారని మాధవి తెలిపారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.